క్లుప్తంగా

రోగులకు పండ్లు పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న నాగేశ్వరరావు

శ్రీకాళహస్తి: ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పౌర సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు, గర్భిణులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. సభ్యులు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కోలా వెంకటేశ్వరరావు, ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

కోబాకలో ఉచిత వైద్య శిబిరం



రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ఏర్పేడు: మండలంలోని కోబాకలో శుక్రవారం ఏర్పేడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ బుజ్జమ్మ ఫిర్యాదు మేరకు ఈ వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో జ్వరాల బారినపడ్డ రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం మురుగునీటి కాలువలు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, కొళాయిల వద్ద బ్లీచింగ్ చల్లారు. ఈ శిబిరాన్ని తిరుపతి సబ్ యూనిట్ అధికారి శివకుమార్ పరిశీలించారు. వైఎస్సార్ సీపీ మండల నాయకుడు చెంగల్రాయులు, ఏర్పేడు పీహెచ్‌సీ డాక్టర్ రాఘవ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నూతన దుస్తుల పంపిణీ



నూతన దుస్తులు అందజేస్తున్న మునిశేఖర్

ఏర్పేడు: మండలంలోని అంజిమేడు పంచాయతీ పరిధి కృష్ణగిరి ఎస్టీ కాలనీలో యువ నేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు నూతన దుస్తులు, విద్యా సామగ్రి పంపిణీ చేశారు. గ్రామంలోని 28 మంది విద్యార్థులకు నూతన దుస్తులు, విద్యా సామగ్రి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. యువనేస్తం అసోసియేషన్ వ్యవస్థాపకుడు మునిశేఖర్, వినోద్, హనుమంతు నాయక్, అరుణ, మహిళలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే



బుచ్చినాయుడుకండ్రిగ: మండలం పరిధిలోని చర్చిల్లో గుడ్‌ఫ్రైడేను శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. క్రైస్తవులు బైబిల్ పఠనం చేసి ప్రార్థనలు చేశారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందజేత



చిన్నారులకు పౌష్టికాహారం, దుస్తులు అందజేస్తున్న డాక్టర్ ప్రమీలమ్మ

శ్రీకాళహస్తి: ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని స్టెప్స్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నారులకు పౌష్టికాహారం అందజేశారు. ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధితో చనిపోయిన తల్లిదండ్రుల్లేని పిల్లలకు, పోషక లోపం ఉన్న పిల్లలకు న్యూట్రీషియన్ పౌడర్, ఐరన్ ఫోలిక్ యాసిడ్, క్యాల్షియం, మల్టీవిటమిన్ మందులు, పండ్లు, దుస్తులు అందజేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ చిన్నవయసు నుంచే పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఏఎన్‌ఎం గాయత్రి పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన



రోగులకు అవగాహన కల్పిస్తున్న న్యాయవాది, పారా లీగల్ వలంటీర్లు

శ్రీకాళహస్తి: ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తి న్యాయస్థాన సీనియర్ సివిల్ జడ్జి ఆదేశాల మేరకు శుక్రవారం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్లు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరి చేరవన్నారు. ఏదైనా న్యాయపరమైన సమస్య ఉంటే 15100ను సంప్రదించాలన్నారు. న్యాయవాది మీర్జావలీ, పారా లీగల్ వలంటీర్లు, ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

ప్రజల గొంతుక ‘మా నమ్మకం నువ్వే జగన్’

- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి
- ఐదు ప్రశ్నలతో ఇంటింటికీ గృహసారథులు



కాపుగున్నేరిలో ‘నువ్వే మా నమ్మకం జగన్’లో పాల్గొన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి రూరల్: ప్రజల్లో నుంచి వచ్చిన నినాదమే ‘మా నమ్మకం నువ్వే జగన్’ అని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కాపుగున్నేరి గ్రామంలో సచివాలయం కన్వీనర్ నిడిగింటి మధుమోహన్‌రెడ్డి అధ్యక్షతన ‘మా నమ్మకం నువ్వే జగన్’ కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి హాజరయ్యారు. గ్రామంలోని ప్రతి గడపకూ ఎమ్మెల్యే వెళ్లి గత పాలనకు ఇప్పటి పాలనకు ఉన్న తేడాను ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి అనుమతితో తలుపుకి, సెల్‌ఫోన్‌కి నువ్వే మా నమ్మకం జగన్ స్టిక్కర్‌ను అంటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ‘మా నమ్మకం నువ్వే జగన్’ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ప్రతి ఇంటికీ వెళ్లి గత 46 నెలల్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరిస్తారని తెలిపారు. ఐదు ప్రశ్నలకు ప్రజల నుంచి సమాధానాలు సేకరించి ప్రజా మద్దతు పుస్తకంలో నమోదు చేసి రసీదును గృహ యజమానికి అందిస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, శ్రీశైలం దేవస్థానం చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, స్థానిక సర్పంచ్ స్వప్న, వయ్యాల కృష్ణారెడ్డి, వడ్లతాంగాల్ బాలాజీ ప్రసాద్‌రెడ్డి, సిద్దాగుంట శంకర్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్లు వెంకటేశ్వర్లునాయుడు, అంకయ్య, గోపిగౌడ్, సుధాకర్‌రెడ్డి, మండల కన్వీనర్లు నాగోలు శ్రీనివాసులురెడ్డి, రామిరెడ్డి, బిళ్ల ప్రసాద్‌యాదవ్, భానుమూర్తి యాదవ్, సురేంద్రయాదవ్, వెంకట్రామయ్యయాదవ్, నాగభూషణ్‌యాదవ్, చంద్రబాబుయాదవ్, మునగాల మధుసూదన్‌నాయుడు, గోవిందరెడ్డి, బత్తిరెడ్డి, రాజ, రంగినేని చెంచయ్యనాయుడు, రఘునాయుడు, చుక్కల కిరణ్, రవిశేఖర్ బాబు, వయ్యాల మనోహర్‌రెడ్డి, బాబు, గుణ, సురేష్, రాజీవ్‌గాంధీ పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పించాలి

శ్రీకాళహస్తి: సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆర్కాడు శంకర్ అన్నారు. పట్టణంలోని 34, 35వ వార్డు సచివాలయంలో శుక్రవారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా గృహ సారథులు, వలంటీర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి గల తేడాను వివరించాలన్నారు. అనంతరం గృహసారథులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగేందర్‌రెడ్డి, కవితరెడ్డి, మోహన్, జ్యోతిరెడ్డి, గిరిగౌడ్, సారథి గౌడ్, కిషోర్, సూరి, బాబు, మునిరామయ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో ‘మా నమ్మకం నువ్వే జగన్’

ఏర్పేడు: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ‘మా నమ్మకం నువ్వే జగన్’ కార్యక్రమం నిర్వహించారు. అంజిమేడులో సర్పంచ్ తాతేకాల్వ మోహన్ రెడ్డి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు కన్నలి మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ తేజోవతి, గుడిమల్లంలో జెడ్పీటీసీ తిరుమలయ్య, సర్పంచ్ సుబ్రమణ్యం, మోదుగులపాలెంలో కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, రాజేంద్ర, ఏర్పేడులో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య, మడిబాకలో సర్పంచ్ చెంగల్రాజు ఆధ్వర్యంలో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అతికించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, బాలగురవయ్య, శంకర్‌రెడ్డి, బాలాజీ, చంద్రశేఖర్‌రెడ్డి, దినేష్ యాదవ్, వెంకటాద్రి, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి : సమావేశమైన నాయకులు



అంజిమేడులో ‘మా నమ్మకం నువ్వే జగన్’ కార్యక్రమంలో నాయకులు

పరశురామేశ్వర స్వామి సన్నిధిలో గోపీచంద్



ఆలయంలో గోపీచంద్

ఏర్పేడు: మండలంలోని గుడిమల్లం పరశురామేశ్వర స్వామి ఆలయంలో సినీనటుడు గోపీచంద్ శుక్రవారం పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ నరసింహ యాదవ్, ఆలయ పూజారి ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చనలు, పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి ఉన్నారు.

సాహితీ బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

శ్రీకాళహస్తి : తిరుపతి నగరంలోని మహతి ఆడిటోరియంలో ఈ నెల 9, 10 తేదీల్లో నిర్వహించనున్న ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత నగరి చాముండేశ్వరరావుకు ఆహ్వానం అందింది. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు కోసం ఈ సాహితీ బ్రహ్మోత్సవాలను 48 గంటల పాటు శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.

ఏరియా ఆస్పత్రిలో పీజీ విద్యార్థులకు శిక్షణ



వైద్యులతో పీజీ విద్యార్థులు

శ్రీకాళహస్తి: జాతీయ వైద్యశాఖ కమిషన్ సూచన మేరకు మెడికల్ పీజీ విద్యార్థులకు మూడు నెలల పాటు డీఆర్పీ ప్రోగ్రాం కింద శిక్షణ ఇస్తున్నారు. జిల్లా పరిధిలోని ఏరియా ఆస్పత్రుల్లో ఫీల్డ్ లెవల్లో అనుభవం సంపాదించుకునే విధంగా శిక్షణ ఇస్తున్నట్లు ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఇందులో భాగంగా అన్ని విభాగాలకు 20మంది పీజీ విద్యార్థులను కేటాయించారు. రెండవ సంవత్సరం విద్యార్థులు క్షేత్ర స్థాయిలో రోగులకు వైద్యచికిత్సలు, శస్త్రచికిత్సలు నిర్వహిస్తూ సమస్యలను తెలుసుకునేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. మూడు నెలల పాటు ఇక్కడ శిక్షణ పొందుతారని చెప్పారు. ఈ బ్యాచ్ అయిన తరువాత మరో బ్యాచ్ ఇలా నిరంతరంగా ఈ ప్రక్రియ సాగుతుందన్నారు. అనంతరం ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ పీజీ విద్యార్థులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పవిత్ర, మమత, పీజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

సత్యవేడు: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జన్మదిన వేడుకలను శుక్రవారం సత్యవేడులో ఘనంగా నిర్వహించారు. నేతాజీ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు తినిపించారు. పేదలకు అన్నదానం చేశారు. ఎంపీపీ ప్రతిమ, జెడ్పీటీసీ సభ్యురాలు పి.విజయలక్ష్మి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

పిచ్చాటూరు: ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా ఏఎంసీ చైర్మన్ సునంద కీళపూడి శ్రీవీరాంజనేయ స్వామి ఆలయంలో పేదలకు అన్నదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ పాలపద్మనాభం, ఎంపీటీసీ సభ్యుడు రమేష్ రాజు, నాయకులు గజేంద్ర, తొప్పయ్య, చలపతిరాజు, మోహన్, సుబ్రమణ్యం, ముద్దు క్రిష్ణమ రాజు, బాబు, అన్బు, చెంగల్రాయరెడ్డి, గోపి పాల్గొన్నారు.

కేవీబీపురం/వరదయ్యపాళెం: కేవీబీపురం, వరదయ్యపాళెం మండలాల్లో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యేను నాయకులు, అధికారులు శాలువా, గజ మాలలతో సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మునిలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు, పార్టీ మండల కన్వీనర్లు నాయుడు దయాకర్ రెడ్డి, గవర్ల కృష్ణయ్య, నాయకులు దామోదర్‌రెడ్డి, మునెమ్మ, నందకుమార్, లాల్‌బాబుయాదవ్, దయాకర్‌నాయుడు, చిన్నా, తిలక్‌బాబు, చంద్రారెడ్డి, వినోద్‌యాదవ్, సురేష్ పాల్గొన్నారు.

నారాయణవనం: మండలంలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో ఎంపీపీ దివాకర్ రెడ్డి, జేసీఎం మండల కన్వీనర్ బాబు, వైస్ ఎంపీపీ శివశంకర్, డీసీసీబీ డైరెక్టర్ ఊరప్ప, సర్పంచ్‌లు ధర్మలింగం, రామ్మూర్తి, ఎంపీటీసీ రవి, నాయకులు మనోహర్, రమేష్, అశోక్ ఉన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం





సత్యవేడు: మహిళల అభిప్రాయాలు సేకరిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వరదయ్యపాలెంలో పార్టీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి

‘జగనన్నే మా భవిష్యత్’ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

సత్యవేడు: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని ఎమ్మెల్యేకోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం సత్యవేడులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మూడురోడ్ల కూడలిలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జనగ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సచివాలయ వలంటీర్లకు ఇచ్చిన బుక్‌లెట్‌తో ఎమ్మెల్యే 10 ఇళ్లకు వెళ్లి ఆయా కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయాన్ని సేకరించారు. గత టీడీపీ ప్రభుత్వం కంటే నేడు జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చాలా బాగున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. వారి అనుమతితో ఇంటికి స్టిక్కర్‌లను అతికించారు. వారి ఫోన్లకు స్టిక్కర్లు అతికించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వి. ప్రతిమ, జెడ్పీటీసీ సభ్యురాలు పి. విజయలక్ష్మీ, మస్టార్ స్కూల్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సుశీల్‌కుమార్‌రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ బొప్పన సోమశేఖర్, నాయకులు రవి రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, మస్తానీ, గోవిందస్వామి, శ్యాంప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి ‘జగనన్నే మా భవిష్యత్తు’

పిచ్చాటూరు/నాగలాపురం: నాగలాపురం, పిచ్చాటూరు మండలాల్లో గ్రామ వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. యజమాని అనుమతితో ఇంటి తలుపులకు, ఫోన్‌లకు స్టిక్కర్‌లను అంటించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల కన్వీనర్లు అపరంజిరాజు, కేటీ హరిశ్చంద్రారెడ్డి, నాయకులు చిన్నదొరై, ఎస్ఎం సురేష్, మోహన్ మొదలి, భాస్కర్ నాయుడు, సునంద, కేజీ రోస్ రెడ్డి, శ్యామల, తొప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో ఈ కార్యక్రమాన్ని పార్టీ మండల కన్వీనర్ ఆరణి విద్యానాథరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయచంద్రనాయుడు ప్రారంభించారు. వలంటీర్లు, గృహసారథులు, గ్రామ సచివాలయాల కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించి, వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీలు మునికృష్ణారెడ్డి, మున్నెమ్మ, నాయకులు గోపాల్ రెడ్డి, ఉగ్గుమూడి గురునాథం, గురవయ్య, రవి, అజయ్‌కుమార్‌రెడ్డి, మునిరాజా పాల్గొన్నారు.

వరదయ్యపాళెం: మండలంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు, జేసీఎస్ మండల కన్వీనర్ చిన్నా, నాయకులు తిలక్‌బాబు, వినోద్ యాదవ్, శివాయాదవ్ పాల్గొన్నారు.



బీఎన్‌కండ్రిగ: పార్లపల్లెలో జయచంద్రనాయుడు, నాయకులు



నాగలాపురంలో అపరంజిరాజు, పార్టీ నాయకులు

మే 5న మహా కుంభాభిషేకం

తిరుపతి కల్చరల్: తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయ మహాకుంభాభిషేకాన్ని మే 5న ఘనంగా నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్‌తో కలిసి మహా కుంభాభిషేకం, గంగమ్మ జయమాలధారణ దీక్ష పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామి ఆశీస్సులతో ప్రతిరోజూ ఆలయంలో ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 6.30 నుంచి 7.30 గంటల వరకు కనకధారా స్తోత్ర పూర్వక మహాలక్ష్మీ మంత్ర హోమం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇందులో భక్తులు ఉచితంగా పాల్గొనవచ్చన్నారు. హోమానికి కావాల్సిన వస్తువులను సమర్పించవచ్చని పేర్కొన్నారు. అలాగే 15 నుంచి మే 6వ తేదీ వరకు నూతనంగా గంగమ్మ జయమాలధారణ దీక్ష అర్ధ మండల దీక్షను చేపట్టనున్నట్టు తెలిపారు. గంగజాతరను పురస్కరించుకొని ఆలయం దక్షిణ వైపు నున్న ఖాళీ స్థలం నుంచి మహా కుంభాభిషేకం, గంగజాతర భద్రతా కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఆలయ చైర్మన్ కట్టాగోపియాదవ్, ఈవో ఎం.మునిక్రిష్ణయ్యను ఆదేశించారు. తిరుపతికి చెందిన జి.గంగులమ్మ ఆలయ మహా కుంభాభిషేకం కోసం తన వంతుగా రూ.50,116 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేత దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు టి.వెంకటేశ్వరరావు, పి.ధనశేఖర్ పాల్గొన్నారు.

నేడు శ్రీకాళహస్తికి వందేభారత్ రైలు

శ్రీకాళహస్తి: పట్టణానికి శనివారం రాత్రి వందే భారత్ రైలు రానున్నట్లు సౌత్ సెంట్రల్ బోర్డు రైల్వే మెంబర్ అయితా మురళీకృష్ణ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. వందే భారత్ రైలుకు శ్రీకాళహస్తిలో స్టాపింగ్ లేదని, అయితే తిరుపతి ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తి మేరకు, శనివారం రాత్రి 8గంటలకు శ్రీకాళహస్తి రైల్వేస్టేషన్‌లో వందేభారత్ రైలు ఆగుతుందన్నారు. దీనికి స్వాగతం పలికేందుకు ప్రజలు తరలి రావాలని, ఈ రైలు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ముక్కంటి సేవలో సినీ హీరోలు



రాహుకేతు సర్పదోష నివారణ పూజలు చేయించుకుంటున్న అల్లరి నరేష్



శ్రీకాళహస్తి ఆలయంలో సినీ నటుడు గోపీచంద్

శ్రీకాళహస్తి : జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో తెలుగు సినీ హీరోలు గోపీచంద్, అల్లరి నరేష్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్వేత మోహంతి ఉన్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. ముందుగా వారు రాహుకేతు సర్పదోష నివారణ పూజలు చేయించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా సినీ హీరోలు గోపీచంద్, అల్లరి నరేష్ అంతకుముందు తిరుమలలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

నవరత్నాలతో ఇంటింటా వెలుగులు



గుండ్లకండ్రిగలో రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

ఏర్పేడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలతో ఇంటింటా వెలుగులు నిండాయని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. మండలంలోని గుండ్లకండ్రిగ పంచాయతీ పరిధిలోని గుండ్లకండ్రిగ, ఎస్సీ, ఎస్టీ కాలనీలో శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. గ్రామాల్లోని 290 ఇళ్లను సందర్శించి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. గుండ్లకండ్రిగ, ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో పక్కాగృహాలు, ఇళ్ల స్థలాలు, మురుగునీటి కాల్వల నిర్మాణాలు, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు నివేదించారు. సమస్యలను పరిష్కరించాలని అక్కడికక్కడే సంబంధిత అధికారులను ఆదేశించారు.

సచివాలయం, రైతు భరోసా కేంద్రం ప్రారంభం

మండలంలోని గుండ్లకండ్రిగలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, జెడ్పీటీసీ తిరుమలయ్య, ఎంపీపీ గీత, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గురవారెడ్డి, ఉపాధ్యక్షుడు రాజారెడ్డి, సర్పంచ్ జయముని, వైఎస్సార్ సీపీ నాయకులు రాజా, గుండయ్య, చాణక్య, పెద్దబ్బ శ్రీనివాసులు, హరికృష్ణ, కృష్ణయ్య, వెంకటేష్, లోకనాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ‘రత్నం’ గ్రాడ్యుయేషన్ డే



శ్రీకాళహస్తి: పట్టణంలోని డాక్టర్ కిషోర్స్ రత్నం పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. పట్టణంలోని రోటరీక్లబ్ ఆవరణలో ఈ వేడుకలను నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ 2013లో తాము శ్రీకాళహస్తి పట్టణంలో పాఠశాలను ప్రారంభించామన్నారు. పది సంత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈవేడుకలను నిర్వమింస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వాసంతి కిషోర్, ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, మేనేజరు ఆచారి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.